# నీట్ యూజీ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన అదనపు ఎస్పీ నరేష్ కుమార్





జయశంకర్ భూపాలపల్లి జూన్ 21(వుదయం జిల్లా ప్రతినిధి)నీట్--2026 పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ నరేష్ కుమార్ ఆదివారం జిల్లాలోని పరీక్ష కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, అభ్యర్థుల ప్రవేశ విధానం, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, అత్యవసర సేవల అందుబాటు తదితర అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సజావుగా నిర్వహించేందుకు పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అభ్యర్థులు పరీక్షా నిబంధనలను పాటిస్తూ సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. జిల్లా పోలీసు శాఖ తరఫున నీట్ యూజీ 2026 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని విధాలుగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన ఆరోగ్య సంపద యోగా

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





జయశంకర్ భూపాలపల్లి జూన్ 21(వుదయం జిల్లా ప్రతినిధి)భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన ఆరోగ్య సంపద యోగా అని, ప్రతిరోజూ యోగా సాధన చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఒత్తిడి తగ్గి ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమవుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. 12వ అంతర్జాతీయ యోగాదినోత్సవం 2026 సందర్భంగా ఆదివారం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఇల్లందు క్లబ్ లో యోగా ఫర్ హెల్దీ ఏజింగ్ అనే ఇతివృత్తంతో నిర్వహించిన జిల్లా స్థాయి అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఎఎస్పీ నరేష్ కుమార్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య, డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ఓ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యోగ ఆసనాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నిరంతర యోగా సాధన ద్వారా ఆరోగ్యవంతమైన జీవన విధానం అలవడుతుందని తెలిపారు. యోగ అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదని, శారీరక, ఆరోగ్య, మానసిక ప్రశాంతత, క్రమశిక్షణతో కూడిన జీవన విధానానికి తోడ్పడుతుందని అన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా చిన్న, పెద్దల వరకు ప్రతి ఒక్కరూ సాధన చేయాలని అన్నారు. ప్రస్తుత కాలంలో మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు తదితర కారణాల వల్ల వత్తిడికి గురవుతూ అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. ప్రతి మనిషికి ఉన్న అత్యంత విలువైన ఆస్తి ఆరోగ్యం అని, ఆరోగ్యం బాగోలేకపోతే జీవితంలో ఎంత సాధించినా వ్యర్థమని తెలిపారు. ఆరోగ్యంగా ఉండటమే మహాభాగ్యమని మనిషికి బలమైన పునాది ఆరోగ్యమని అని ఆయన పేర్కొన్నారు. అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ నరేష్ కుమార్ మాట్లాడుతూ యోగా ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెరుగుతాయని అన్నారు. వయోభేదం లేకుండా అన్ని వయస్సుల వారు యోగా సాధన చేయాలని సూచించారు. జిల్లా ఆయుష్ నోడల్ అధికారి డా. రాఘవేంద్రరావు మాట్లాడుతూ ఆయుష్ శాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్న ఆయుర్వేదం, యోగా, ప్రకృతి వైద్యం, హోమియోపతి తదితర వైద్య సేవల ప్రాముఖ్యతను వివరించారు."యోగ ఫర్ హెల్త్ ఆగేయింగ్ "అనే ఈ సంవత్సరం థీమ్‌కు అనుగుణంగా యోగాను ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో భాగంగా చేసుకోవడం ద్వారా దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యకరమైన జీవన విధానం అలవడుతుందని తెలిపారు. అనంతరం యోగా గురువు కుమార్ యోగా ఆసనాలు, ప్రాణాయామాలను చేయిస్తూ, ప్రతి ఆసనం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ నోడల్ ఆఫీసర్ డా. కె. కృష్ణవేణి, మెడికల్ ఆఫీసర్, ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల, కొడవటంచ, కన్వీనర్ డా. ప్రేమ్ సాగర్, డిప్యూటీ నోడల్ ఆఫీసర్ డా. జగదీష్ ఖన్నా, డా. సదానందం, డా. అజయ్ తదితర ఆయుష్ వైద్యులు, యోగా గురువులు, ఆయుష్ సిబ్బంది, అడ్వకేట్ మాతంగి రమేష్ బాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్.



పరకాల, జూన్ 21: (వుదయం ప్రతినిధి)పరకాల పట్టణానికి చెందిన ఎంగిలి రాధాబాయి రాజేశ్వరరావు దంపతుల కుమారుడు ఎంగిలి వీరేష్‌రావు, వర్షా వివాహ రిసెప్షన్ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖ సామాజికవేత్త బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. అలాగే వధూవరుల కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.పీ. జయంతీలాల్, మున్సిపల్ బీజేపీ ఫ్లోర్ లీడర్ కుక్కల విజయ్ కుమార్, కౌన్సిలర్ ఆకుల లావణ్య శ్రీధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి సంగా పురుషోత్తం, మాజీ చైర్మన్ మార్తా రాజభద్రయ్య, సంగెం మండల అధ్యక్షుడు చంద్రమౌళి, ముఖ్య నాయకులు కొలనుపాక సిద్ధు, కక్కు రాజు తదితరులు పాల్గొన్నారు.

# 23వ తేది న రాష్ట్ర వ్యాప్త పాఠశాలలు బంద్




మహాదేవపూర్ జూన్ 21(వుదయం ప్రతినిధి)

ఈనెల 23వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాలలను బంద్ ప్రకటించడం జరిగిందని ఏబీవీపీ నాయకుడు పేట సాయి ఆదివారం ఒక ప్రకటనలు పేర్కొన్నారు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాల విద్య నిర్వీర్యం అవుతున్నదని. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా విద్యాశాఖ మంత్రిగా ఉండి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరిస్తున్నాడని, ప్రభుత్వ పాఠశాలల ఎత్తివేతకు కుట్ర చేస్తూ. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల ఆర్థిక దోపిడీకి కొమ్ముకాస్తున్న రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా ఏబీవీపీ ఆధ్వర్యంలో జూన్ 23న రాష్ట్ర వ్యాప్త పాఠశాలల బంద్ కు పిలుపునిస్తున్నట్లుగా తెలిపారు దానిలో భాగంగా మహాదేవపూర్ మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలను ఏబీవీపీ ఆధ్వర్యంలో బంద్ చేయడం జరుగుతుందని పాఠశాల ఉపాధ్యాయులతోపాటు విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ బంద్ కు సహకరించి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# పదో వార్డులో పారిశుద్ధ్య పనులు చేపట్టిన కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్,



పరకాల, జూన్ 21: (వుదయం ప్రతినిధి): పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్ ఆధ్వర్యంలో విస్తృత పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామపంచాయతీ సిబ్బంది వెంకట్ రెడ్డి పర్యవేక్షణలో కాలనీలోని పలు వీధుల్లో సైడ్ కాలువలను శుభ్రపరచడంతో పాటు పిచ్చి మొక్కలను తొలగించారు.

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని దోమల నివారణ చర్యల్లో భాగంగా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని చేపట్టినట్లు కౌన్సిలర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ప్రజలు తమ సమస్యలను తెలియజేస్తే తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# యోగా గురువుకు సన్మానం

హసన్ పర్తి జూన్21 (వుదయం ప్రతినిధి): ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా భగీరథ వాకర్స్ అసోసియేషన్ హసన్ పర్తిలో ఆదివారం యోగా తరగతులను యోగా గురువు తోపెల రమేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా గురువును భగీరథ వాకర్స్ అధ్యక్షుడు కందుకూరి చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా వల్ల మానవ శరీరంలో శక్తి సమతుల్యత వైశ్యత పెరుగుతాయన్నారు. మానవ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు మన దైనందిన జీవితంలో సమతుల్యతను నెలకొల్పడమే యోగ ఒక ఆరోగ్యం ఒక భూమి కోసం యోగా అని తెలిపారు. వాకర్సు వారు యోగాసనాలు, యోగ ప్రాక్టీస్ ఊపిరితిత్తుల శ్వాస సామర్థ్యము మన శ్యాంతిని మెరుగు పరచుకోవడానికి వివిధ శ్వాస పద్ధతులలో శిక్షణ పొందారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అనుమండ్ల తిరుపతి రెడ్డి, మండల బిక్షపతి, పాపిశెట్టి కోటిలింగం, పోతరాజు సారంగపాణి, గౌరిశెట్టి శ్రీనివాస్, వీసం కరుణాకర్ రెడ్డి, మేక వెంకట్ రెడ్డి, తలకోకుల మల్లయ్య, సుధాకర్, టీచర్ సుధాకర్, గాజుల మోహన్, చిల్లగాని మోహన్, మాటేటి వెంకట్, వెంకటేశ్వర్లు, అంజన్న గౌడ్, గోపరాజు కృష్ణ, నోముల రవీందర్, మేకల శోభన్, పొట్ల బత్తిని రాజన్న, సంతోష్ గౌడ్, బందుల నరసింహారావు, రాజేందర్ టీచర్, రఘు గుండమీద రాజేందర్, ఇతర వాకర్స్ పాల్గొన్నారు.

# ఇన్స్పైర్ జూనియర్ కాలేజ్ విద్యార్థిని తీగల సాయి శ్రేష్ఠతకు గోల్డ్ మెడల్



హసన్ పర్తి జూన్21 (వుదయం ప్రతినిధి):ఖానా శాంతి వనం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ మెరిట్ విద్యార్థుల సన్మాన కార్యక్రమంలో ఇన్‌స్పైర్ జూనియర్ కాలేజ్ విద్యార్థిని తీగల సాయి శ్రేష్టిత 1000 మార్కులకు గాను 997 మరకలతో విశేష ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్స్ ప్రశంసా పత్రాలు (సర్టిఫికెట్లు) అందుకున్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రభాకర్ రెడ్డి మెరిట్ విద్యార్థులను అభినందించి, వారి భవిష్యత్తు విద్యా ప్రస్థానంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల కృషి, పట్టుదల అంకిత భావానికి గుర్తింపుగా ఈ పురస్కారాలు అందించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇన్‌స్పైర్ జూనియర్ కాలేజ్ చైర్మన్ తీగల భరత్ గౌడ్, ప్రిన్సిపాల్ సుంకరి శ్రీరామ్ రెడ్డి, డైరెక్టర్లు తీగల రాజ్‌కుమార్, కోటిచింతల మమత కుమారి లాడే శివ గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల కృషికి లభించిన ఈ గౌరవం కళాశాలకు గర్వకారణమని పేర్కొంటూ, భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో ఉన్నత విజయాలు సాధించి కళాశాలకు మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యావేత్తలు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట నియోజకవర్గ బిఆర్ఎస్ బిఎల్ఏ లు,సోషల్ మీడియా ఇంచార్జి లు,సభ్యత్వ నమోదు శిక్షణ తరగతులు విజవంతం చేయండి

### వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్



పర్వతగిరి, జూన్ 21 ( వుదయం ప్రతినిధి ) :నేడు సోమవారం రోజున మడికొండ దగ్గర గల సత్యసాయి కన్వెన్షన్ హాల్ యందు వర్ధన్నపేట నియోజకవర్గం బి ఎల్ ఏ ల, సర్(ఎస్ ఐ ఆర్ ),సభ్యత్వ నమోదు,మరియు సోషల్ మీడియా (యోధులకు)ఇన్చార్జిలకు శిక్షణ తరగతులు కలవు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ముఖ్య అతిథిగా పాల్గొంటారని వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ పత్రిక ప్రకటనలో తెలిపారు. కావున వర్ధన్నపేట నియోజకవర్గం వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు , హాసన్ పర్తి, వరంగల్ జిహెచ్ఎంసి పరిధిలోని గల అన్ని బూతుల బిఎల్ఏ లు,సోషల్ మీడియా ఇంచార్జి లు,సభ్యత్వ నమోదు బాధ్యులు,ఎంపీటీసీ పరిధిలో ఇన్చార్జీలు ముఖ్య కార్యకర్తలు సకాలంలో హాజరు కాగలరు.

ఇది కేవలం బిఎల్ ఏ లు,సోషల్ మీడియా ఇంచార్జి లు,సభ్యత్వ నమోదు ఇన్చార్జి ల శిక్షణ తరగతులు మాత్రమే,ఇది కార్యకర్తల సమావేశం కాదు అని గమనించి సహకరించ గలరని ఆరూరి రమేష్ తెలిపారు.

# రాజ్యాధికార సమరభేరి సభను విజయవంతం చేయండి

### జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ పిలుపు.



భూపాలపల్లి జూన్ 21 వుదయం ప్రతినిధి. తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్‌లో జూలై 5న నిర్వహించనున్న “రాజ్యాధికార సమరభేరి” సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం రవి పటేల్ మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల అభ్యున్నతి కోసం రాజ్యాధికారమే లక్ష్యంగా తీన్మార్ మల్లన్న నిరంతరం పోరాటం చేస్తున్నారని తెలిపారు. ఆ పోరాటానికి మద్దతుగా నిర్వహించనున్న రాజ్యాధికార సమరభేరి సభకు భూపాలపల్లి జిల్లా నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రతి పేదవానికి కార్పొరేట్ స్థాయిలో ఉచిత విద్య, వైద్యం అందాలని, బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల జీవితాల్లో మార్పు రావాలంటే ప్రజలంతా ఈ సభకు హాజరై తమ మద్దతు తెలియజేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం అనేక మంది త్యాగాల ఫలితంగా ఏర్పడిందని, అయితే ప్రస్తుతం కొందరి చేతుల్లో నలిగిపోతోందని అన్నారు.

రెడ్డి, వెలమ ఆధిపత్య రాజకీయాలకు ముగింపు పలికి, బహుజన వర్గాలకు రాజ్యాధికారం సాధించేందుకు “రాజ్యాధికార సమరభేరి” మోగించాల్సిన అవసరం ఉందని రవి పటేల్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మోటపోతుల సమ్మయ్య, మడే సంతోష్, జినుకల శ్రీను, అశోక్, కృష్ణ ప్రశాంత్, శ్రీపతి, భద్రయ్య, రంజిత్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళులు

### తెలంగాణ సాధనలో ఆయన పాత్ర చిరస్మరణీయం : బీఆర్ఎస్ నాయకులు



మంథని, జూన్ 21 (వుదయం ప్రతినిధి): తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమకారుడు ప్రొఫెసర్ కె. జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకుని మంథని పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను దేశవ్యాప్తంగా చాటి చెప్పి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి సిద్ధాంత బలం అందించిన మార్గదర్శిగా ఆయన నిలిచారని పేర్కొన్నారు.

తెలంగాణ ఉద్యమానికి ఆయన చేసిన సేవలు, త్యాగాలు రాష్ట్ర ప్రజలకు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి, స్వాభిమాన పరిరక్షణ కోసం జయశంకర్ చూపిన మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

అనంతరం ఆయన ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకులు తగరం శంకర్ లాల్, పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ కనవేన మాజీ ఎంపీటీసీ ప్రగడ శ్రీనివాస్ యాదవ్ శ్రీనివాస్,వేముల లచ్చన్న, మాజీ ఎంపిటిసి ప్రసాదరావు, మాజీ వైస్ ఎంపీపీ వేల్పుల గట్టయ్య, యాకూబ్, పుప్పాల తిరుపతి, అసిఫ్, ధర్మేందర్, ఖలీల్ ఖాన్, జంజర్ల శేఖర్ పోలు కనకరాజు ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు

# జీవితాన్ని ఆధీనంలోకి తెచ్చుకోవడమే యోగ

### వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకరి కుమార్



మంథని, జూన్ 21:(వుదయం ప్రతినిధి )యోగ అంటే ఆసనాలు వేయడమో ఊపిరి బిగ పట్టడమో కాదు జీవితాన్ని ఆధీనంలోకి తెచ్చుకోవడమే యోగా అని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకరి కుమార్ అన్నారు. ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని మంథని ప్రభుత్వ కళాశాల మైదానంలో యోగా ప్రాముఖ్యతను గురించి వాకర్స్ కు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక జీవనశైలితో కొని తెచ్చుకుంటున్న వ్యాధుల్ని ఎదుర్కోవడానికి యోగ ఒక పరమ ఔషధం లాగా ఉపయోగపడుతుందని, ఉరుకులు పరుగుల జీవితంలో ఆత్మకు స్వచ్ఛత, మనసుకు ప్రశాంతత, ఒంటికి వ్యాయమం, ఏది ఉండట్లేదని ఈ పరిస్థితుల్లో మానవాళికి అందుబాటులో ఉన్న అతిపెద్ద భాగ్యం యోగా అని ఆయన తెలిపారు. గాడి తప్పిన శరీరాన్ని సరైన దారిలో పెట్టడానికి ఆసనాలు ఉపయోగపడతాయని అంతర్గత ఉన్నతికి ప్రాణాయామ, ధ్యానం దోహదం చేస్తాయని ఆయన పేర్కొన్నారు ప్రతిరోజు వాకింగ్ చేయడంతో పాటు యోగాసనాలు ప్రాణాయామం ధ్యానం తప్పనిసరిగా చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి గంధం ఆంజనేయులు కోశాధికారి తగరం రాజు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య వాకర్స్ అసోసియేషన్ నాయకులు తాటి సమ్మయ్య గౌడ్, వీర శంకర్ గౌడ్, దొరగొర్ల రవి, కేసారపు రవి, బొద్దుల సమ్మయ్య, ఆకుల రాజబాబు, తాటి విజయ్ కుమార్ గౌడ్, డిష్ రవి, ఇసంపల్లి కొమురయ్య, కర్రు శ్రీనివాస్, కొమురోజు శ్రీనివాస్, వేల్పుల గట్టయ్య, ఒల్లాల రామ్మూర్తి, రావికంటి మనోహర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం...



జగిత్యాల జూన్ 21 (వుదయం ప్రతినిధి) అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పాల్గొన్నారు ఈ సందర్భంగా అధికారులు ప్రజాప్రతినిధులు వివిధ శాఖల సిబ్బంది యోగా సాధనలో పాల్గొని యోగా ప్రాముఖ్యతను వివరించారు అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ యోగాభ్యాసంతో ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందన్నారు యోగా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతను కూడా అందిస్తుందని ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని సూచించారు ప్రపంచ వ్యాప్తంగా యోగాకు లభిస్తున్న ఆదరణ భారతీయ సంస్కృతి గొప్పతనానికి నిదర్శనమని పేర్కొన్నారు నేటి ఒత్తిడితో కూడిన జీవనశైలిలో యోగా ఎంతో ఉపయుక్తమని యువత ఆరోగ్య పరిరక్షణకు యోగాభ్యాసం ఎంతో దోహదపడుతుందని తెలిపారు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ వివిధ యోగా ఆసనాలు ప్రాణాయామం సాధించారు యోగా ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని ప్రతిజ్ఞ చేశారు

అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ యోగా అనేది భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప సంపద అని పేర్కొన్నారు యోగా సాధన ద్వారా శారీరక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు మానసిక ప్రశాంతత ఏకాగ్రత పెరుగుతాయని తెలిపారు ప్రస్తుత జీవనశైలిలో ఒత్తిడి అనారోగ్య సమస్యలను అధిగమించేందుకు యోగా ఎంతో ఉపయోగకరమని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ సుజాత ఆయుష్ శాఖ అధికారులు సిబ్బంది మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు ప్రజలు పాల్గొన్నారు

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**- జిల్లా వ్యాప్తంగా అవగాహన వారోత్సవాలు.**
**- పోస్టర్ ఆవిష్కరించిన ఎస్పీ మహేష్ బి. గితే.**

రాజన్న సిరిసిల్ల, జూన్ 21 టవుదయం ప్రతినిధిఊ : గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలు, ముఖ్యంగా యువత మరియు విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. తెలంగాణ ఈగల్ టీమ్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న మాదకద్రవ్యాల అవగాహన వారోత్సవాల సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో శనివారం అవగాహన పోస్టర్‌ను ఎస్పీ ఆవిష్కరించారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాకుండా కుటుంబాలు, సమాజాన్ని కూడా తీవ్రంగా దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. యువత తమ లక్ష్యాలు, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. అలాగే వాటి వల్ల కలిగే ప్రమాదాలపై ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. అంతర్జాతీయ






యోగా దినోత్సవం సందర్భంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికారులు పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించిన యోగా కార్యక్రమాల్లో పాల్గొని విద్యార్థులకు మత్తు పదార్థాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అవగాహన పోస్టర్లను ఆవిష్కరించి విద్యార్థులతో చర్చలు నిర్వహించారు. జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారని, మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై ప్రజలు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు నాగేంద్రచారి, వెంకటేశ్వర్లు, సీఐలు, ఆర్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ లో గాలివాన బీభత్సం దెబ్బతిన్న ఇళ్లు

**నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు**



ధర్మపురి, జూన్ 21(వుదయం ప్రతినిధి):మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారి పోయింది. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడటం తో గ్రామంలో తీవ్ర నష్టం వాటిల్లింది. ఒక్కసారిగా వీచిన ప్రచండ గాలుల ధాటికి పలు ఇళ్లపై ఉన్న రేకుల షెడ్లు గాల్లోకి ఎగిరిపోయాయి. గోడలు దెబ్బ తిని ఇళ్లలోకి నీరు చేరడంతో గ్రామ స్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈదు రు గాలుల తీవ్రతకు గ్రామంలోని పలు చోట్ల విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. వైర్లు తెగి రోడ్లపై పడటంతో ముందస్తు జాగ్రత్తగా అధికారులువిద్యుత్ సరఫ రాను నిలిపివేశారు. ఊహించని ఈ విపత్తుతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. క్షణాల వ్యవధిలోనే అంతా జరిగి పోయింది. గాలుల ధాటికి మా ఇంటిపై ఉన్న రేకులు కొట్టుకుపో యాయి అని స్థానిక బాధితులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఘటనపై సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే రంగంలోకి దిగారు. విద్యుత్ సిబ్బంది యుద్ధప్రాతిపదికన విరిగిన స్తంభాలను తొలగించి, కొత్త స్తంభాలను ఏర్పాటు చేసి సరఫరాను పునరుద్ధరిం చే పను ల్లో నిమగ్నమయ్యారు. నష్ట తీవ్ర తను అంచనావేసి, బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అనారోగ్య బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



మంథని, జూన్ 21 (వుదయం ప్రతినిధి):
మంథని మండలం ఎక్లాస్‌పూర్ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న మేకల సమ్మయ్య, కట్టేకోల సదానందంలను మంథని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధుకర్ శనివారం పరామర్శించారు. వారి నివాసాలకు వెళ్లిన పుట్ట మధుకర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్య చికిత్స పొందాలని సూచించారు. బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు ఆయన వెంట ఉన్నారు.

# కరీంనగర్‌లో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నీట్ పరీక్షలపై అవగాహన కార్యక్రమం

**విద్యార్థులు తల్లిదండ్రుల సంతకాల సేకరణ**




కరీంనగర్ జూన్ 21 (వుదయం ప్రతినిధి): నీట్ పరీక్షల నిర్వహణలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ, కరీంనగర్ ఎన్ఎస్‌యూఐ నాయకులు గవర్నమెంట్ ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ మరియు కేంద్ర విద్యాలయ పాఠశాల పరీక్షా కేంద్రాల వద్ద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులను కలిసి నీట్ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న లోపాలు, ప్రశ్నాపత్రాల లీకేజీ వంటి కారణాలతో పరీక్షలు రద్దు కావడం వల్ల విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. భవిష్యత్తులో పరీక్షలను పారదర్శకంగా, ఎలాంటి అవకతవకలు లేకుండా విజయవంతంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఎన్‌టీఏకు పంపించనున్న వినతిపత్రంపై విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభించగా, పలువురు విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ముందుకు వచ్చి తమ మద్దతు తెలియజేస్తూ వినతిపత్రంపై సంతకాలు చేశారు. నీట్ వంటి కీలకమైన పరీక్షలను అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యుఐ నాయకులు మహమ్మద్ ఇమ్రాన్ చేతన్ రెడ్డి సుఫియాన్ శివరామకృష్ణ అరవింద్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# తమ్మచెరువులో నీటి, విద్యుత్ చౌర్యం..?

**అనుమతులు లేకుండానే రోడ్డు పనులకు చెరువు నీటి వినియోగం**
**కట్టపై విద్యుత్ తీగలతో ప్రమాదకర పరిస్థితి**
**నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత శాఖలు**



పెద్దపల్లి, జూన్ 21 (వుదయం కరస్పాండెంట్):పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని చారిత్రాత్మక తమ్మచెరువు నీటిని రోడ్డు నిర్మాణ పనుల కోసం అక్రమంగా వినియోగిస్తున్నారనే ఆరోపణలు స్థానిక ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. చెరువు నుంచి మోటార్ల ద్వారా నీటిని తోడేసి నూతన రోడ్డు, డ్రైనేజీ పనులకు వినియోగిస్తున్నప్పటికీ సంబంధిత శాఖలు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

స్థానికుల కథనం ప్రకారం తమ్మచెరువు కట్ట సమీపంలోని రెడ్డి కాంప్లెక్స్, సీఆర్‌కే అపార్ట్‌మెంట్ ప్రాంతం నుంచి ఎరుకలగూడెం హనుమాన్ ఆలయం వరకు జరుగుతున్న రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనుల కోసం చెరువులో మోటార్లు ఏర్పాటు చేసి పచ్చ పైపులైన్ ద్వారా వేల లీటర్ల నీటిని తరలిస్తున్నారు. ఈ పనులకు రెవెన్యూ, ఇరిగేషన్, విద్యుత్ శాఖల నుంచి అవసరమైన అనుమతులు తీసుకున్నారా లేదా అన్నదానిపై స్పష్టత లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు విద్యుత్ మీటర్ లేకుండానే సమీప ప్రాంతం నుంచి నేరుగా విద్యుత్ సరఫరా తీసుకుని మోటార్లు నడుపుతున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. చెరువు కట్టపై విద్యుత్ తీగలు వేలాడుతుండటంతో ఉదయం, సాయంత్రం వాకింగ్‌కు వచ్చే ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్తిగా ఉన్న చెరువు నీటిని వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే సంబంధిత అనుమతులు తప్పనిసరి అని ప్రజలు పేర్కొంటున్నారు. రోడ్డు నిర్మాణం వంటి కమర్షియల్ పనులకు చెరువు నీటిని వినియోగించడం వల్ల భవిష్యత్తులో రైతులకు, స్థానిక అవసరాలకు నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా రెవెన్యూ, ఇరిగేషన్, విద్యుత్, స్థానిక సంస్థల అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తేవాలని, అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ప్రజల ప్రాణాలకు ప్రమాదం కలిగించే విధంగా ఉన్న విద్యుత్ కనెక్షన్లను వెంటనే తొలగించి భద్రతా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# కరీంనగర్ వన్ టౌన్ పరిధిలో పేకాట స్థావరంపై దాడి

- ♦ ఒక కారు, 3 ద్విచక్ర వాహనాలు సీజ్
- ♦ టాస్క్ ఫోర్స్ ఏసీపీ వాసాల సతీష్

కరీంనగర్, జూన్ 21 (వుదయం ప్రతినిధి) :కరీంనగర్ నగరంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల కాపువాడలోని ఒక ప్రైవేట్ ఇంట్లో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న పేకాట (త్రీ కార్డ్స్) స్థావరంపై పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో బెట్టింగ్ రాయుళ్ల ఆట కట్టించి, భారీగా నగదు, వాహనాలను స్వాధీనం చేసుకున్నారు నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు కాపువాడలోని సదరు ప్రైవేట్ నివాసంపై దాడి చేశారు. డబ్బులు పణంగా పెట్టి జూదం ఆడుతున్న 12 మంది వ్యక్తులను అక్కడికక్కడే అదుపులోకి తీసుకున్నారు.

జూదరుల నుండి రూ. 37,670/- నగదును స్వాధీనం చేసుకున్నారు. వారి వద్ద ఉన్న 12 మొబైల్ ఫోన్లను సీజ్ చేశారు. ఒక రెనాల్ట్ కారు, 3 ద్విచక్ర వాహనాలను



స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న నగదు, మొబైల్ ఫోన్లు మరియు వాహనాలను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం కరీంనగర్ 1 టౌన్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించడం జరిగింది. నగరంలో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# లక్ష్మీపూర్ గ్రామంలో ఘనంగా "అంతర్జాతీయ యోగ డే" వేడుకలు

కరీంనగర్ జూన్ 21 (వుదయం ప్రతినిధి):మానకొండూర్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో ఉపసర్పంచ్ రాపాక ప్రవీణ్ఆధ్వర్యంలోఅంతర్జాతీయ యోగ డేవేడుకలు ఘనంగా నిర్వహించారు. యోగా గురుజి గుండేటి దేవదాసు గఆసనాలు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ కృషితో ప్రపంచ దేశాలకు యోగ వ్యాపించిందన్నారు. యోగాతో ఎలాంటి రోగాలకు గురి కాకుండా మానసిక ఉ ఉల్లాసం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బండారి హరీష్, ఉప్పు రవీందర్, రాపాక లక్ష్మణ్, ఉప్పు సాయినితీష్ పటేల్, కూకట్ల చంద్రయ్య, వీర్ల మహేష్, రాపాక శ్యామ్ తేజ,పిట్టల సురేష్, కొమ్మగళ్ళ సురేష్, పిట్టల శ్రీనివాస్, గుండేటి సంపత్, పాల్గొన్నారు.

# హిందీ ప్రతిభా రత్నలో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ




నాగిరెడ్డిపేట్,వుదయం
హైదరాబాద్‌లో నిర్వహించిన హిందీ ప్రతిభా రత్న పురస్కార్-2025 పరీక్షలో గోపాల్‌పేట తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఎస్.కె. లతీఫ్, ఎ. సాయి ప్రణీత్, అయేషా రాష్ట్ర స్థాయికి ఎంపికై హైదరాబాద్‌లో ఘన సన్మానం పొందారు.
విద్యార్థులతో పాటు ప్రిన్సిపాల్ రాంప్రసాద్‌ను కూడా మెరిట్ సర్టిఫికెట్లు, పతకాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో ఘనంగా వరల్డ్ ఫాదర్స్ డే వేడుకలు



కరీంనగర్ జూన్ 21 (వుదయం ప్రతినిధి): కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వరల్డ్ ఫాదర్స్ డే సందర్భంగా నిర్వహించినటువంటి ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆల్ ఫోర్స్ చైర్మన్ నరేందర్ రెడ్డి హాజరు అయ్యారు. ప్రారంభానికి ముందు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి చదువుల తల్లి సరస్వతి మాతకు పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని వేడుకగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కుటుంబ పోషణను తండ్రి చూసుకుంటాడని తండ్రి యొక్క అమూల్యమైనటువంటి పాత్ర వలనే సమాజాభివృద్ధి చెందుతున్నదని మరియు కుటుంబంలో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలను అనుభవిస్తారని చెప్పారు. తండ్రి యొక్క బాధ్యతలు చాలా అత్యున్నతమైనవని మరియు అనంతమైనవని వారు చెప్పారు. ప్రథమ పూజ్యుడు అయినటువంటి శ్రీ మహాగణపతి సైతం తండ్రి యొక్క విధానం ఆచరించి ఉన్నతమైన స్థానాలలో ఉన్నతమైన స్థానాన్ని ఏర్పరచుకోవడమే కాకుండా అన్ని దేవుళ్ళ కంటే ముందుగా పూజింపబడతాడని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ తండ్రి అయినటువంటి బాటను అనుసరించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించాడు. వేడుకలలో భాగంగా తల్లిదండ్రులు వారి పిల్లలతో నృత్యాలు చేశారు మరియు అలరించారు. ప్రత్యేకంగా తల్లిదండ్రులు ఫైర్లెస్ కుకింగ్ కార్యక్రమంతో వారి యొక్క వంట చేసే విధానాన్ని తెలియపరిచారు. చక్కటి ప్రదర్శన కనబరిచిన తల్లిదండ్రులకు బహుమతులను ప్రధానం చేశారు.

ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**- జిల్లా వ్యాప్తంగా అవగాహన వారోత్సవాలు.**
**- పోస్టర్ ఆవిష్కరించిన ఎస్పీ మహేష్ బి. గితే.**

రాజన్న సిరిసిల్ల, జూన్ 21 టవుదయం ప్రతినిధిఊ : గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలు, ముఖ్యంగా యువత మరియు విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. తెలంగాణ ఈగల్ టీమ్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న మాదకద్రవ్యాల అవగాహన వారోత్సవాల సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో శనివారం అవగాహన పోస్టర్‌ను ఎస్పీ ఆవిష్కరించారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాకుండా కుటుంబాలు, సమాజాన్ని కూడా తీవ్రంగా దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. యువత తమ లక్ష్యాలు, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. అలాగే వాటి వల్ల కలిగే ప్రమాదాలపై ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికారులు పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించిన యోగా కార్యక్రమాల్లో పాల్గొని విద్యార్థులకు మత్తు పదార్థాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అవగాహన పోస్టర్లను ఆవిష్కరించి విద్యార్థులతో చర్చలు నిర్వహించారు. జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారని, మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై ప్రజలు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు నాగేంద్రచారి, వెంకటేశ్వర్లు, సీఐలు, ఆర్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కవ్వాల్ టైగర్ రిజర్వ్‌లో వన్యప్రాణుల వైవిధ్యం

**జన్నారం అడవుల్లో 9 అరుదైన జాతుల సందడి**



జన్నారం,జూన్ 22(వుదయం విలేఖరి) కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలోని జన్నారం అటవీ ప్రాంతం అపార జీవ వైవిధ్యానికి నిలయమని ఎఫ్డిఓ రాంమోహన్ అన్నారు. ఇటీవల ఇక్కడ ఏర్పాటు చేసిన సౌరశక్తి బోరుబావి కుంట వద్ద కొద్ది రోజుల్లోనే 9 రకాల వన్యప్రాణులు నమోదయ్యాయని,అటవీ శాఖ ఏర్పాటు చేసిన కెమెరా ట్రాప్‌లలో చిరుతపులి, స్లోత్ బేర్, ధోల్, మరనాగి, స్మాల్ ఇండియన్ సివెట్, చుక్కల దుప్పి, అడవి పంది, క్రెస్టెడ్ సర్పెంట్ ఈగిల్, గ్రే జంగిల్ ఫౌల్ దాహం తీర్చుకుంటూ రికార్డయ్యాయని తెలిపారు. ఐయూసీఎన్ రెడ్ లిస్ట్ ప్రకారం చిరుతపులి, స్లోత్ బేర్, ధోల్ "ఎబశ్రీఅవథ్ఖుఎశ్రీవ" జాతులు. మిగిలినవి "హ్ముర జశీఅఎవతీఅ" కేటగిరీలో ఉన్నాయని వివరించారు. వన్యప్రాణి సంరక్షణకు అటవీ శాఖ తీసుకుంటున్న చర్యలకు ఇది నిదర్శనమని అన్నారు. వేసవిలో నీటి కుంటల ఏర్పాటు ఎంత కీలకమో ఈ నమోదు రుజువు చేస్తోందని అటవీ డివిజనల్ అధికారి ఎం.రామ్ మోహన్ తెలిపారు.

# కోర్టు ఆవరణలో యోగ కార్యాక్రమము



**యాదాద్రి భువనగిరి జిల్లా 21 వుదయం:** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు అధ్యక్షతన కోర్టు ఆవరణలో యోగ కార్యాక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి. ముక్తిదా, స్పెషల్ సెషన్స్ జడ్జి మిలింద్ కాంబ్లి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవి లత, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి జి. స్వాతి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి రఫీక్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శి ఎన్. విద్యాసాగర్, యాదగిరి, పి పి కేశవరెడ్డి, న్యాయవాది మరియు యోగ ఇన్స్ట్రక్టర్ జి.శ్రీనివాస్, యోగ ఇన్స్ట్రక్టర్ భాస్కర్, న్యాయవాదులు, కోర్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు

## గ్రామ పంచాయతీ కార్యాలయంలో
# ఘనంగా యోగా దినోత్సవం



**యాదాద్రి భువనగిరి 21, వుదయం:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో గ్రామపంచాయతీ పాలకవర్గం సిబ్బంది మరియు గ్రామ ప్రజలతో సామూహిక యోగ ఆచరించిన సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్... ఉప సర్పంచ్ జానా సత్యనారాయణ, పాలకవర్గ సభ్యులు అంకర్ల శ్రీనివాస్, బింగి లావణ్య రమేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు...





## స్విమ్మర్స్ ఆధ్వర్యంలో ఘనంగా యోగ దినోత్సవ వేడుకలు
# వైరా నదిలో జలయోగ

**మధిర జూన్ 21, వుదయం ప్రతినిధి:** మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో యోగా దినోత్సవం సందర్భంగా మధిర వైరా నది ఏటిలో స్విమ్మర్స్ సభ్యులు అందరూ జల యోగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు యరమల కోటిరెడ్డి యోగా విశిష్టతను వివరిస్తూ యోగా అంటే శారీరక స్పర్శ,మానసిక స్పర్శ,ఆధ్యాత్మిక స్పర్శ ఈ మూడింటిని అత్యున్నత స్థితికి తీసుకెళ్లేదే యోగా అంటూ యోగా ఆసణాలు వేయడం వలన శరీరం లో రక్తప్రసరణ చక్కగా జరిగి నాడి వ్యవస్థ బాగా పనిచేస్తుంది కండరాలు అవయవాలు అన్ని సక్రమంగా పనిచేస్తాయి దీర్ఘకాలిక వ్యాధులు అన్ని నయం అవుతాయి అంటూ ధ్యానం ప్రాణాయామమ్ చేయడం వలన ఆధ్యాత్మికంగా భావం మెరుగుపడి మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అన్నారు.సీనియర్ స్విమ్మర్ వెలివేల శ్రీధర్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ స్విమ్మింగ్ చేసినా వాకింగ్ చేసినా యోగా చేసినా జిమ్ చేసినా ప్రతి ఒక్కరు కూడా ఆరోగ్యంగా జీవించాలని మానసిక ఒత్తిళ్లను ఎదుర్కొనే ప్రతిఒక్కరు రోజులో ఒక 30 నిమిషాలు శారీరక శ్రమ తో ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవాలని యోగా దే శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో పల్లపోతు ప్రసాదరావు, చుక్కా రాంబాబు,రంగిశెట్టి శ్రీనివాసరావు,శీలం శ్రీనివాసరెడ్డి,జంగా శ్రీనివాసరెడ్డి,కొలగాని ప్రసాద్, ఊటుకూరి భాస్కరరావు,బనిగండ్లపాటి మూర్తి,దాచేపల్లి రాము మహంకాళి వెంకట శ్రీనివాసరావు,కళ్యాణపు పున్నయ్య,సామినేని సాంబశివరావు వెంకన్న.నరేందర్ రెడ్డి.బూస కోటేశ్వరరావు, రాజశేఖర్ రెడ్డి కంచిపోగు ఆధామ్ ఆదూరి అబ్రహాం ఎర్రమల కోటిరెడ్డి, గుర్రాల జనార్దన్ రెడ్డి బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి తుములూరి రాజా మునగాల తీరపతిరెడ్డి, నంబూరు మురళి,కస్తాల సతీష్ ఏలూరు దుర్గాప్రసాద్, బజాజ్ సాంబిరెడ్డి బలగం మహేష్ దాచేపల్లి మురళీకృష్ణ,వేమిరెడ్డి రవీందర్ రెడ్డి గొల్లపల్లి శ్రీనివాసచారి పిల్లి నరసింహారావు,ఆదూరు అబ్రహం మాచర్ల శ్రీనివాసారావు,లింగాల శ్రీనివాస్,ఆలా ప్రసాద్, శోభన్ బాబు గుంటుపల్లి కిషోర్, షేక్ జానీ, ఫైర్ పిచ్చిరెడ్డి కొత్తూరు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆచార్య జయశంకర్ కు నివాళులు



**మధిర జూన్ 21, వుదయం ప్రతినిధి:** మధిర బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆచార్య జయశంకర్ వర్ధంతి వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మధిర నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు. తెలంగాణ మట్టిగడ్డను తీర్చిదిద్దిన ముద్దుబిడ్డ, తెలంగాణ ఉద్యమానికి సైద్ధాంతిక పునాదులు వేసిన మహోన్నత దార్శనికుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి వేడుకలను పార్టీ కార్యాలయం ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించి నారు.ఈ సందర్భంగా కమల్ రాజు మాట్లాడుతూ ఆచార్య జయశంకర్ చివరి శ్వాస వరకు తెలంగాణ రాష్ట్ర సాధనకే అంకితమైన ఆయన జీవితం, పోరాటం, త్యాగం ఇప్పటి తరతరాలకు స్ఫూర్తి అని ఇప్పటివారు వారి నుంచి నేర్చుకోవాల్సింది ఎంతో ఉంది అని కొనియాడారు ప్రతి ఒక్కరు జయశంకర్ స్ఫూర్తి తీసుకొని తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పాలనపై సమర శంఖం పూరించాలని క్యాడర్లో స్ఫూర్తిని కలిగించారు.

ఈ కార్యక్రమంలో మధిర మేజర్ సోసైటీ అధ్యక్షుడు బిక్కి కృష్ణ ప్రసాద్,మధిర మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ వైవి అప్పారావు నాయకులు రావూరి శ్రీనివాసరావు,పల్లపోతు వెంకటేశ్వరరావు,చిత్తారు నాగేశ్వరరావు,వంకాయలపాటి నాగేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు కొటారు రాఘవరావు, సయ్యద్ ఇక్బాల్, పరిశ శ్రీనివాసరావు, ఆళ్ల నాగబాబు, చీదిరాల రాంబాబు, అబ్దుల్ ఖురేషి,అబ్బురి రామన్, నాగులవంచ రామారావు,షేక్ జాన్ సైదా,కంచం మురళి, కోట కోటేశ్వరరావు, వీరంశెట్టి సీతారామయ్య,లంకేమల్ల నాగేశ్వరావు, అంగడాల గోపి తదితరులు పాల్గొని జయశంకర్ కి నివాళులు అర్పించినారు

# విద, విజ్ఞానం ద్వారానే సామాజిక మార్పు సాధ్యం



**యాదాద్రి భువనగిరి 21, వుదయం:** విద మరియు విజ్ఞానం ద్వారా నేటి సమాజంలో సామాజిక మార్పు తీసుకురావడం కోసం అందరం కలిసి కృషి చేయాలని ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ రెండవ వార్షికోత్సవం సందర్భంగా ఈరోజు జిల్లా కేంద్రంలో జరిగిన సభకి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విజ్ఞానాన్ని విస్తరించేందుకు మహనీయులు గౌతమ బుద్ధుడు,మహాత్మా జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ గార్ల స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తున్న నాలెడ్జ్ సెంటర్ కృషి అభినందనీయమని అన్నారు. విద్యా ద్వారా విజ్ఞానం పెంచి అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన జ్యోతిరావు పూలే , అంబేద్కర్ ల ఆశయాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు యువతకు ఈ నాలెడ్జ్ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుందని, విద్యార్థులు. యువత పూలే అంబేద్కర్ నాలెడ్జ్ నీ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో ఇరవై అయిదు వేల రూపాయల విలువ చేసే స్టడీ మెటీరియల్ అందజేశారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఇటిక్యాల పురుషోత్తం మాట్లాడుతూ నేటి యువత ఉన్నత విద్యను అభ్యసించాలని ఇందుకోసం తగిన ప్రణాళికతో ముందుకెళ్లాలని, మహనీయుల సిద్ధాంతాలు, ఆశయాలు వారు సమాజంలో మార్పుల కోసం చేసిన కృషిని విస్తృత పరిచేందుకు భువనగిరిలో నిర్వహిస్తున్న నాలెడ్జ్ సెంటర్ నిర్వాహకుల తపన అభినందనీయమని అన్నారు. మూఢ విశ్వాసాలకు దూరంగా, మానవ విలువలను బలోపేతం చేసే విధంగా నేటి యువత ప్రయాణం ఉండాలని అన్నారు. తన భవిష్యత్ ను ఉన్నతంగా మలుచుకునేందుకు ఇష్టంగా చదవాలని, గమ్యం లేని ప్రయాణం మాదిరిగా ఉండకూడదని అన్నారు.దేశంలో విద్యా వ్యాప్తికి మెదటగా పూలే, సావిత్రి బాయి పూలే చేసిన మహా ఉద్యమం కొనసాగింపుగా ఇలాంటి నాలెడ్జ్ సెంటర్ లు నడవాలని ఇందులో యువత భాగస్వామ్యం అయి సామాజిక మార్పు దిశగా అడుగులు వేయాలని అన్నారు. దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి. శంకర్, అధ్యాపకులు రాజారాం నాయక్, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, దళిత ఐక్య వేదిక అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్, విశ్రాంత ఏంఈవో బండారు రవివర్ధన్, బర్రె సుదర్శన్, ఏశాల అశోక్, డిటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఎస్ భాస్కర్ లు మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ రాజ్యాంగ విశిష్టతపై చైతన్యం చేస్తూ ముందుకెళ్తున్న పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ భవిష్యత్తులో మరిన్ని సేవలందించాలని ఆకాంక్షించారు.ఈ వేడుకకు నాలెడ్జ్ సెంటర్ నిర్వాహకులు భానోతు భాస్కర్ నాయక్, సురుపంగ శివలింగం లు సమన్వయం చేయగా కుతాడి సురేష్, నాగారం శంకర్, జెన్నీ వెన్నెల, దొడ్డి యాదగిరి, స్వరూప, బొట్ల రమేష్, ఇంజ మహేశ్, యాకుబ్, నర్సింహ నాయక్, భారత్, మంగ్త నాయక్, దాసరి లక్ష్మయ్య, కవిత, చంద్రకళ, శోభారాణి, అనూష తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 26న తెలంగాణ పద్మశాలి
# ఉద్యోగుల రాష్ట్ర మహాసభ



పద్మశాలి ఉద్యోగులందరూ హాజరై విజవంతం చేయాలి

జిల్లా అధ్యక్షుడు అనంతుల లక్ష్మీనారాయణ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 21 (వుదయం ప్రతినిధి):** తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీన రాష్ట్ర స్థాయి పద్మశాలి ఉద్యోగుల మహాసభను హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్ ప్రాంతంలోని స్వకులశాలి సమాజ భవనంలో నిర్వహించనున్నట్లు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు అనంతుల లక్ష్మీనారాయణ తెలిపారు.

ఈ మహాసభకు సంబంధించిన గోడపత్రాలను ఆదివారం ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, పద్మశాలి ఉద్యోగుల సంక్షేమం, ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు, సంఘం భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై మహాసభలో సమగ్రంగా చర్చించనున్నట్లు పేర్కొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పద్మశాలి ఉద్యోగులు ఒకే వేదికపై సమావేశమై పరస్పర అవగాహన పెంపొందించుకోవడంతో పాటు సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఈ మహాసభ దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. జిల్లాలోని పద్మశాలి ఉద్యోగులందరూ పెద్ద సంఖ్యలో హాజరై రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో దూలం నటరాజ్, గొట్టిముక్కల మహేందర్, పసునూతి వెంకటేశ్వర్లు, కొండి పద్మజ, పుట్ట లింగమూర్తి, దిగిదారి రాము తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ వేముల మహేందర్ కు ఘనంగా నివాళులు

కామ్రేడ్ వేముల మహేందర్ స్ఫూర్తితో కూలీ, భూమి పోరాటాలు ఉధృతంగా నడపాలి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు పిలుపు



**యాదాద్రి భువనగిరి జూన్ 21, వుదయం:** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ అధ్యక్షులు అమరజీవి కామ్రేడ్ వేముల మహేందర్ గారి 5వ వర్ధంతి స్ఫూర్తితో జిల్లాలో కూలీ, భూమి పోరాటాలు ఉధృతంగా నిర్వహించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు పిలుపునిచ్చారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జరుగుచున్న రాష్ట్ర 4వ మహాసభలలో పాల్గొంటున్న యాదాద్రి భువనగిరి జిల్లా నాయకత్వం కామ్రేడ్ వేముల మహేందర్ గారి 5వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెంకట్రాములు పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ వేముల మహేందర్ గారు చిన్ననాటి నుండి ఎర్రజెండ చేతబట్టి వ్యవసాయ కార్మిక సంఘం నాయకత్వంలో ఆనాడు గ్రామీణ స్థాయిలో జీతాలున్న జీతాలు పెరగాలని ఉద్యమాలు నిర్వహించారని గుర్తు చేశారు. సామాజిక అణిచివేతకు గురవుతున్న దళితుల పక్షాన నిలబడి దళితవాడల అభివృద్ధి కోసం, సబ్ ప్లాన్ చట్టం సాధన కోసం, జస్టిస్ పున్న కమిషన్ కోసం జరిగిన ఉద్యమాల్లో కూడా మహేందర్ గారి పాత్ర గొప్పదని తెలిపారు. వారి పోరాట స్ఫూర్తిని గ్రామ గ్రామాన పేదల అభివృద్ధి కోసం జరిగే పోరాటాల ద్వారా ముందుకు తీసుకుపోవాలని కార్యకర్తలకు వారు సూచించి నారు. కార్యక్రమంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైళ్ళ ఆశయ్య, మహిళ కూలీల రాష్ట్ర కన్వీనర్ బొప్పని పద్మ, జిల్లా అధ్యక్షులు జల్లెల పెంటయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ మడుగు నర్సింహ్మ , రాష్ట్ర కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, గంగాదేవి సైదులు, రాచకొండ రాములమ్మ జిల్లా ఉపాధ్యక్షులు సిరిపంగి స్వామి, గుంటోజి శ్రీనివాస చారి, సహాయ కార్యదర్శి జూకంటి పౌల్, జిల్లా కమిటీ సభ్యులు, దొడ్డి బిక్షపతి, కొండపురం యాదగిరి, బొయ యాదయ్య , మెతుకు అంజయ్య, వల్లంబట్ల శ్రీనివాస్ రావు , మానే సాలయ్య, రాపోతు పద్మ, చింతకాయల నర్సింహ, ప్రసాదం విష్ణు, చింతల సుదర్శన్, యాట బాలరాజు, కందుల హనుమంతు , మేడి ముకుందం, గాడి శ్రీనివాస్, కట్ట రవికుమార్ జిల్లా నాయకులు బొల్లెపల్లి కిషన్, షానకొండ వెంకటేష్, నేర్పండి మహేష్, యాట ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాయామ-శాలను పునరుద్ధరించాలి



ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్‌కు వినతిపత్రం అందజేసిన సింగరేణి ఉద్యోగులు, యువకులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 21 (వుదయం ప్రతినిధి):** సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని గౌతమ్‌పూర్ కాలనీలో ఉన్న వ్యాయామశాల శిథిలావస్థకు చేరుకోవడంతో దానిని తక్షణమే పునరుద్ధరించాలని కోరుతూ సింగరేణి ఉద్యోగులు, యువకులు, వ్యాయామశాల సభ్యులు ఆదివారం ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. వినతిపత్రంలో వారు పేర్కొన్న వివరాల ప్రకారం, దాదాపు 25 ఏళ్ల క్రితం ప్రారంభమైన వ్యాయామశాల భవనం ప్రస్తుతం శిథిలావస్థలో ఉందని, పైకప్పు పెచ్చులు ఊడి పడుతున్న కారణంగా వ్యాయామం చేసే సభ్యులకు ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. అలాగే వ్యాయామశాలలో ఉన్న పరికరాలు కూడా చాలా పాతబడిపోయి, వర్షాల కారణంగా తుప్పు పట్టి వినియోగానికి అనుకూలంగా లేవని, వాటి స్థానంలో కొత్త పరికరాలను ఏర్పాటు చేయాలని కోరారు.

ఈ సందర్భంగా ఎండి రజాక్ మాట్లాడుతూ, గతంలో కూడా వ్యాయామశాల సమస్యలపై సింగరేణి యాజమాన్యానికి ప్రతినిధి బృందం ద్వారా వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. గౌతమ్‌పూర్ వ్యాయామశాల సమస్యను కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు దృష్టికి తీసుకెళ్లి, భవనం మరమ్మతులు చేపట్టి ఆధునిక పరికరాలతో వ్యాయామశాలను పునరుద్ధరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలంటే వ్యాయామం, క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. అథ్లెటిక్స్, వ్యాయామాల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా యువత మిలిటరీ, పోలీసు శాఖలతో పాటు ఇతర పోటీ పరీక్షల్లోనూ రాణించి ఉద్యోగ అవకాశాలు పొందగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శులు చిలుక రాజయ్య, ఎండి సత్తార్ పాషా, ఈ. మోహన్ రెడ్డి, మల్లికార్జున్, నాయకులు చందులాల్, కట్ట నరసింహారావు, దిల్దార్ ఖాన్, శ్రీకాంత్ శర్మ, జక్కుల సత్యనారాయణ, కాసర్ల సంపత్, వ్యాయామశాల సభ్యులు జి. వెంకటేశ్వర్లు, ఎం. శాంతి, పి. మల్లికార్జున్, ఎం. రవి, భాను ప్రసాద్, అభిషేక్, ఋషికుమార్, ప్రేమ్, భానుతేజ, విఘ్నేష్, వెంకట్, శివ, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా నీట్ పరీక్ష

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

జిల్లాలో ఐదు సెంటర్లలో 763 మంది హాజరు



**సూర్యాపేట జూన్ 21, (వుదయం ప్రతినిధి)** నీట్ పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. జిల్లాలో మొత్తం ఐదు సెంటర్లలో పరీక్ష నిర్వహించినట్లు వెల్లడించారు. జిల్లాలో మొత్తం 908 మంది విద్యార్థులకు గాను 763 మంది విద్యార్థులు హాజరు కాగా 145 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు నిర్వహించినట్లు తెలిపారు.

## భద్రాద్రిలో ఘనంగా
# భూవరాహ యజ్ఞం

32 దివ్య క్షేత్రాల మట్టితో ప్రత్యేక పూజలు

లక్ష మంది రైతులకు మృత్తికా ప్రసాదం పంపిణీ

మంత్రి తుమ్మలకు ఆహ్వానపత్రిక అందజేసిన డా. కృష్ణ చైతన్య స్వామి



దమ్మపేట జూన్ 21 (వుదయం ప్రతినిధి ): రైతులు సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ భద్రాచలంలోని కల్పవృక్ష నారసింహస్వామి వారి దివ్య సన్నిధిలో ఈ నెల 25 నుంచి 27 వరకు మూడు రోజుల పాటు 'భూవరాహ యజ్ఞం' అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును నృసింహ ఉపాసకులు డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి ఆహ్వానించారు. ఆదివారం ఆయన దమ్మపేటలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి ఈ మేరకు ఆహ్వాన పత్రికను అందజేశారు.

ఈ యజ్ఞం కోసం దేశవ్యాప్తంగా ఉన్న 32 దివ్య క్షేత్రాల నుంచి పవిత్ర మట్టిని (మృత్తికను) సేకరించారు. ఆ మట్టికి 32 రోజుల పాటు విశేష పూజలు నిర్వహించిన అనంతరం, 25వ తేదీ నుంచి యజ్ఞాన్ని ప్రారంభిస్తారు. పూర్ణాహుతి అనంతరం ఆ పవిత్ర మృత్తికను ప్రసాదంగా రైతులకు పంపిణీ చేయనున్నారు. ఈ బృహత్తర కార్యక్రమంలో సుమారు లక్ష మంది రైతులు పాల్గొంటారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ.. "రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది. ఆ ఉద్దేశంతోనే గత పదేళ్లుగా ఏరువాక పౌర్ణమి నాడు అన్నదాతలను సత్కరించి, వారికి మృత్తికా ప్రసాదాన్ని అందజేస్తున్నాం. యజ్ఞంలో ఉంచిన ఈ పవిత్ర మట్టిని వ్యవసాయ పొలాల్లో చల్లడం ద్వారా పంటలు సమృద్ధిగా పండుతాయి. రైతులు ఆర్థికంగా బలపడతారు. రైతన్నలందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి భూవరాహ యజ్ఞంలో పాల్గొని, మృత్తికా ప్రసాదాన్ని స్వీకరించాలి" అని ఆయన కోరారు.

# ప్రజల సమస్యలకు వేగవంతమైన పరిష్కారం కోసం ప్రజావాణి

సోమవారం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహణ

అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి – సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట




**భద్రాచలం, జూన్ 21 (వుదయం) :** ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి, వాటికి సత్వర పరిష్కారం అందించాలనే లక్ష్యంతో భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జూన్ 22 సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట సూచించారు. ప్రజావాణి కార్యక్రమం ప్రభుత్వం మరియు ప్రజల మధ్య వారధిగా నిలుస్తోందని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ఇది అత్యంత ప్రభావవంతమైన వేదికగా మారిందని ఆయన పేర్కొన్నారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, భద్రాచలం డివిజన్ పరిధిలోని గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల ప్రజలు తమకు ఎదురవుతున్న వివిధ సమస్యలను లిఖితపూర్వకంగా ప్రజావాణి కార్యక్రమంలో సమర్పించాలని కోరారు. ముఖ్యంగా భూ వివాదాలు, పట్టాదారు పాస్ పుస్తకాలు, వారసత్వ భూముల నమోదు, సర్వే సమస్యలు, ఆక్రమణల ఫిర్యాదులు, ప్రభుత్వ భూముల పరిరక్షణ, సాగుభూముల హక్కులకు సంబంధించిన అంశాలపై ప్రజలు తమ వినతిపత్రాలను అందజేయవచ్చని తెలిపారు. అంతేకాకుండా సంక్షేమ పథకాల అమలులో ఎదురవుతున్న ఇబ్బందులు, వృద్ధాప్య, వికలాంగ, వితంతు పెన్షన్లు, రేషన్ కార్డులు, గృహ నిర్మాణ పథకాలు, ఉపాధి హామీ పనులు, విద్యుత్ సరఫరా, తాగునీటి సమస్యలు, పారిశుద్ధ్యం, రహదారుల మరమ్మతులు, విద్యా మరియు వైద్య సేవలకు సంబంధించిన ఫిర్యాదులు కూడా స్వీకరించబడతాని వివరించారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన ఆధార పత్రాలు, ధ్రువీకరణ పత్రాలు, దరఖాస్తుల ప్రతులు, సంబంధిత అధికారులకు గతంలో సమర్పించిన వినతిపత్రాల కాపీలు వెంట తీసుకురావాలని సూచించారు. పూర్తి వివరాలతో వినతిపత్రాలు అందజేస్తే సమస్యల పరిష్కారం మరింత వేగంగా జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రజావాణిలో అందిన ప్రతి వినతిపత్రాన్ని నమోదు చేసి, సంబంధిత శాఖలకు పంపించి, వాటి పరిష్కార ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించే విధంగా చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కూడా తగిన చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు.

డివిజన్ పరిధిలోని అన్ని శాఖల డివిజన్ స్థాయి అధికారులు ఉదయం 10:30 గంటలకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. ప్రజల నుంచి అందే ఫిర్యాదులను నేరుగా విని, సంబంధిత శాఖల తరపున స్పష్టమైన సమాధానాలు ఇవ్వడంతో పాటు పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమాన్ని కేవలం ఫిర్యాదుల స్వీకరణకే పరిమితం చేయకుండా, సమస్యల పరిష్కారానికి బాధ్యతాయుతమైన వ్యవస్థగా మార్చాలని అధికారులకు సూచించారు. భద్రాచలం డివిజన్‌లోని ప్రతి గ్రామం, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సేవలు చేరువ కావాలంటే ప్రజావాణి వంటి కార్యక్రమాలు ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను మధ్యవర్తుల ద్వారా కాకుండా నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా వేగంగా పరిష్కారం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజావాణి ద్వారా ప్రజల నుంచి వచ్చే ప్రతి సమస్యను సానుకూల దృక్పథంతో పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట స్పష్టం చేశారు. డివిజన్ పరిధిలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రజల భాగస్వామ్యంతో పరిపాలన మరింత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ముందుకు సాగుతుందని పేర్కొంటూ, ప్రజావాణి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజలు మరియు అధికారులు సమన్వయంతో సహకరించాలని సబ్ కలెక్టర్ కోరారు.

# సేవే లక్ష్యంగా నిరంతర ప్రస్థానం

– డిస్ట్రిక్ట్ వి 106 ఎ గవర్నర్ చారుగుళ్ల శ్రీనివాస్ సేవలకు విశేష ప్రశంసలు

ఏప్రిల్, మే నెలల్లో విస్తృత సేవా కార్యక్రమాలు – ఆర్యవైశ్య సమాజ అభ్యున్నతికి అహర్నిశలు కృషి



**భద్రాచలం, జూన్ 21 (ప్రతినిధి):** సమాజ సేవను జీవిత లక్ష్యంగా ఎంచుకుని నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, ఆర్యవైశ్య సమాజ అభ్యున్నతి కోసం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డిస్ట్రిక్ట్ వి 106 ఎ గవర్నర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ తక్షణ మాజీ అధ్యక్షుడు చారుగుళ్ల శ్రీనివాస్ సేవలు ప్రస్తుతం జిల్లాలో విశేష ప్రశంసలు అందుకుంటున్నాయి. ఏప్రిల్ మరియు మే నెలల్లో ఆయన చేపట్టిన సేవా కార్యక్రమాలు, సామాజిక సమావేశాలు, సంక్షేమ పథకాలు, యువత ప్రోత్సాహక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, విద్యా సహాయక చర్యలు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకున్నాయి.ఆర్య వైశ్య సమాజం ఐక్యంగా, ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం కావాలనే సంకల్పంతో ఆయన పలు ప్రాంతాల్లో పర్యటించి సంఘ సభ్యులతో సమావేశమయ్యారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఉన్న సంఘాల ప్రతినిధులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కార మార్గాలపై చర్చించారు. సమాజ అభివృద్ధికి అవసరమైన శాశ్వత కార్యాచరణ ప్రణాళికలను రూపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ రెండు నెలల కాలంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాత్రమే కాకుండా పరిసర జిల్లాల్లోని ఆర్యవైశ్య సంఘాల ఆహ్వానం మేరకు అనేక సమావేశాలకు హాజరై సమాజ ఐక్యత, పరస్పర సహకారం, సేవా దృక్పథం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి కుటుంబం సంఘ కార్యకలాపాల్లో భాగస్వామ్యం కావాలని, సమాజం బలోపేతం కావాలంటే అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని వివరించారు. విద్యారంగంలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించడం, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు మార్గదర్శక కార్యక్రమాలు నిర్వహించడం, ఉన్నత విద్యపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల విద్యార్థులకు విద్యా సహాయం అందించేందుకు దాతలను ప్రోత్సహించారు. సమాజ సేవలో భాగంగా అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు వైద్య సహాయం అందించడం, అవసరమైన వారికి ఆర్థిక సాయం చేయడం, పేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం, విద్యార్థులకు పుస్తకాలు, నోటుబుక్కులు అందించడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తూ మానవత్వాన్ని చాటుకున్నారు. రక్తదానం మహాదానం అనే భావనతో అనేక రక్తదాన శిబిరాలను నిర్వహించి యువతలో రక్తదానంపై అవగాహన పెంపొందించారు. అత్యవసర సమయాల్లో రక్తం అవసరమైన వారికి వెంటనే అందేలా సేవా బృందాలను సిద్ధంగా ఉంచారు. అనేక మంది యువకులు ఆయన పిలుపుతో రక్తదాన కార్యక్రమాల్లో పాల్గొనడం విశేషం. అన్నదాన కార్యక్రమాలకు కూడా ఆయన విశేష ప్రాధాన్యత ఇచ్చారు. పలు దేవాలయాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సేవా సంస్థల ద్వారా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి అవసరమైన వారికి ఆహారం అందించారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కన్నా గొప్ప దానం లేదని ఆయన పలుమార్లు పేర్కొన్నారు.

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

జిల్లా కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 21 (వుదయం ప్రతినిధి):** జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు.ఈ నెల 22వ తేదీ సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమం ఉదయం 10.30 గంటలకు ప్రారంభం కానుందని కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు.

ప్రజల నుంచి అందిన వినతులు, ఫిర్యాదులను సంబంధిత శాఖాధికారులు వెంటనే స్వీకరించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజావాణి కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా నిలుస్తుందని, అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అదేవిధంగా, జిల్లా ప్రజల సౌకర్యార్థం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం మరియు కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో కూడా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు తమకు సమీపంలోని కేంద్రాల్లో వినతులు సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ కోరారు.

## 15 సెకన్లలో మారిన విద్యార్థి భవిష్యత్



మానవత్వం చాటిన చుంచుపల్లి ఎస్సై రవికుమార్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 21 (వుదయం ప్రతినిధి) విధి నిర్వహణలో అప్రమత్తతతో పాటు మానవత్వాన్ని చాటుతూ చుంచుపల్లి ఎస్సై రవికుమార్ ఓ విద్యార్థి భవిష్యత్‌ను కాపాడిన ఘటన ఆదివారం ప్రశంసలు అందుకుంటోంది. కొత్తగూడెంలోని ఎస్ఆర్ హాట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించిన నీట్ పరీక్షకు హాజరైన ఓ విద్యార్థి, పరీక్ష కేంద్రానికి చేరుకున్న అనంతరం హాల్ టికెట్‌కు అవసరమైన ఫోటోలను తీసుకురావడం మరిచిపోయినట్లు గుర్తించాడు. పరీక్షా కేంద్రంలోకి ప్రవేశానికి కేవలం 15 సెకన్ల సమయం మాత్రమే మిగిలి ఉండటంతో విద్యార్థి తీవ్ర ఆందోళనకు గురయ్యాడు. ఈ విషయాన్ని గమనించిన చుంచుపల్లి ఎస్సై రవికుమార్ వెంటనే స్పందించి, విద్యార్థిని ముందుగా పరీక్షా హాల్‌లోకి పంపించి పరీక్ష రాసేందుకు అవకాశం కల్పించారు. అనంతరం స్వయంగా విద్యార్థి హాల్ టికెట్‌కు అవసరమైన ఫోటోలను తెప్పించి సంబంధిత అధికారులకు అందజేశారు. ఎస్సై రవికుమార్ చూపిన చొరవ, సమయస్ఫూర్తి, మానవతా దృక్పథం వల్ల విద్యార్థి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీట్ పరీక్ష రాయగలిగింది. విద్యార్థి తల్లిదండ్రులు, స్థానికులు, విద్యావేత్తలు ఎస్సై రవికుమార్ సేవాభావాన్ని అభినందిస్తూ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

## చండూరులో మిన్నంటిన 'యోగా' ఉత్సవం

**చండూరు, జూన్ 21 (వుదయం):** చండూరు పట్టణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల, ప్రభుత్వ పాఠశాలలో వేర్వేరుగా నిర్వహించిన ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాసనాలు వేశారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో యునానీ వైద్యురాలు సౌజన్య, యోగా శిక్షకుడు వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన యోగా దినోత్సవ కార్యక్ర



మానికి చండూరు పట్టణ వైస్ ఛైర్మన్ భూతరాజు దశరథ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధునిక కాలంలో మానసిక ఒత్తిడిని దూరం చేసుకునేందుకు యోగా ఒక అద్భుతమైన మార్గమన్నారు. నిత్యం యోగా సాధన చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో దీనిని భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం శిక్షకుడు వెంకటేష్ ఆధ్వర్యంలో ఆస్పత్రి సిబ్బంది, రోగులు కలిసి పలు ఆసనాలు వేశారు.మరోవైపు చండూరు ప్రభుత్వ పాఠశాలలో ప్రిన్సిపాల్ కోటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే యోగాను అలవాటు చేసుకోవడం వల్ల జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయని తెలిపారు. చదువుతో పాటు శారీరక, మానసిక ఉల్లాసానికి యోగా ఎంతగానో తోడ్పడుతుందని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల మైదానంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ఉత్సాహంగా యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయా సంస్థల సిబ్బంది, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సాగుతోనే సస్యశ్యామలం



**దమ్మపేట జూన్ 21 (వుదయం ప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మల్కారం గ్రామ పంచాయతీ దమ్మపేట మండలం మల్కారం గ్రామ పంచాయతీ గుత్తావారిగూడెం లో పామాయిల్ రైతుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది. మల్కారం గ్రామంలో పార్టీలకు అతీతంగా ఏర్పాటు చేసిన రైతుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ. పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కొమ్ము డాన్స్, పూలు జల్లుతూ తుమ్మలకు ఘనంగా స్వాగతం పలికిన రైతులు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల మాట్లాడుతూ ...పూజ్యులు ఎన్టీఆర్ది వెనలతో సత్తుపల్లి ప్రజానీకం నాకు రాజకీయ అవకాశం ఇచ్చారు. .రాజకీయం అంటే ప్రజా సేవగా నలభై ఏళ్లుగా సాగుతున్న. నేను ఏ నియోజక వర్గంలో ఉన్న అభివృద్ధి ధ్యేయంగా రాజకీయం.పామాయిల్ సాగుతో తెలంగాణ పచ్చగా సశ్య శ్యామలంగా మారాలి, అని ఆయన అన్నారు అదేవిధంగా .పది లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు విస్తరణ టార్గెట్ ఆరుగాలం కష్టపడి రైతులు పంటలు పండిస్తే మద్దతు ధర సమస్యలు ఉన్నాయి. అలాగేఅకాల వర్షాల వల్ల రైతాంగానికి నష్టాలు జరుగుతున్నాయని చీడ పీడలు లేకుండా కోతుల బెడద లేకుండా అకాల వర్షాల వల్ల నష్టపోకుండా రైతులకు వరంగా మారిన పంట పామాయిల్ సాగు అని ఆయన అన్నారు. అదే విధంగా పామాయిల్ లో అంతర పంటలుగా కోకో జాజి వక్క సాగుతో అదనపు లాభం చేకూరుతున్నదని ఆ విధంగా రైతులు సాగు చేయాలని అలాగే.. అన్ని ఉమ్మడి జిల్లాల్లో పామాయిల్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలు నిర్మాణం చేపట్టటం జరుగుతుందని దమ్మపేట అశ్వరావుపేట పామాయిల్ తోటలు చూస్తే మలేసియా మాదిరి కనువిందు గా ఉంటుంది అని అన్నారు. ..సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో తెలంగాణ రాష్ట్రాన్ని పామాయిల్ హబ్ గా మారుస్తాం అని ఆయన తెలియజేశారు......పామాయిల్ సాగుతో తెలంగాణ రైతులు తలరాత మారుతుంది. పామాయిల్ సాగు వల్ల పర్యావరణ పరిరక్షణ రాష్ట్ర ఆర్థిక ప్రగతిలో కీలకంగా మారుతుంది. అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పామాయిల్ రైతు సంఘం అధ్యక్షులు అలపాటి రామచంద్ర ప్రసాద్, కె వి సత్యనారాయణ, కొయ్యల అచ్యుతరావు అంకత ఉమామహేశ్వరరావు మల్కారం గుత్తవారి గూడెం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణికి తప్పనిసరిగా హాజరు కావాలి

ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వేదిక – సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట


భూ సమస్యల నుంచి సంక్షేమ పథకాల వరకు అన్ని అంశాలపై వినతులు స్వీకరణ



**భద్రాచలం, 21 జూన్ 2026, వుదయం ప్రతినిధి:** భద్రాచలం డివిజన్ పరిధిలోని ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటికి సత్వర పరిష్కారం చూపే ఉద్దేశంతో జూన్ 22వ తేదీ సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల డివిజన్ స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేసి, వారి సమస్యలకు వేగవంతమైన పరిష్కారాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 10:30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. డివిజన్ పరిధిలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించాలని సూచించారు. ముఖ్యంగా భూ వివాదాలు, రెవెన్యూ సమస్యలు, ధరణి సంబంధిత అంశాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, పట్టాదారు పాస్ పుస్తకాలు, వారసత్వ హక్కులు, సాగు భూములకు సంబంధించిన వివాదాలు వంటి సమస్యలతో పాటు ఇతర శాఖలకు సంబంధించిన వినతులను కూడా స్వీకరించనున్నట్లు తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం ప్రజలకు ప్రభుత్వ యంత్రాంగాన్ని మరింత చేరువ చేసే వేదికగా నిలుస్తోందని సబ్ కలెక్టర్ పేర్కొన్నారు. ఒకే చోట వివిధ శాఖల అధికారులు అందుబాటులో ఉండటం వల్ల ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదును సంబంధిత శాఖలకు పంపించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే విధంగా ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందని వెల్లడించారు.

డివిజన్ పరిధిలోని రెవెన్యూ, వ్యవసాయం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మున్సిపల్, విద్య, వైద్యం, విద్యుత్, రవాణా, నీటిపారుదల, గిరిజన సంక్షేమం, మహిళా మరియు శిశు సంక్షేమం, పౌర సరఫరాలు, అటవీ, పశుసంవర్ధక, మత్స్యశాఖ తదితర శాఖల అధికారులు ప్రజావాణికి హాజరై ప్రజల సమస్యలను వినాలని ఆదేశించారు. ప్రజల వినతులను సానుభూతితో పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి అందకపోవడం, పింఛన్లు, రేషన్ కార్డులు, గృహ పథకాలు, ఉపాధి హామీ, విద్యార్థులకు సంబంధించిన సమస్యలు, ఆరోగ్య సేవలు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, రహదారుల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాల సమస్యలపై కూడా ప్రజలు తమ ఫిర్యాదులను సమర్పించవచ్చని తెలిపారు.ప్రజావాణిలో అందిన ప్రతి వినతిని నమోదు చేసి సంబంధిత శాఖలకు పంపించడంతో పాటు వాటి పరిష్కార ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తామని సబ్ కలెక్టర్ తెలిపారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ప్రదర్శించే అధికారులపై అవసరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రభుత్వ సేవలను ప్రజలకు సమర్థవంతంగా అందించడంలో కృషి చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను స్వయంగా వివరించే అవకాశం లభిస్తుందని, దీనివల్ల సమస్యలపై పూర్తి అవగాహన ఏర్పడి త్వరితగతిన పరిష్కారం చూపడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిని పారదర్శకంగా పరిశీలించి, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రజాసమస్యల పరిష్కారంలో ప్రజావాణి కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోందని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా అధికారులు పని చేయాలని సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట సూచించారు. భద్రాచలం డివిజన్ పరిధిలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజల భాగస్వామ్యంతోనే సమర్థవంతమైన పరిపాలన సాధ్యమవుతుందని, ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట పునరుద్ఘాటించారు.

# మానసిక ప్రశాంతతకు యోగా చక్కటి మార్గం



ఎస్పీ నర్సింహా సారధ్యంలో సిబ్బంది వృక్షాసనం

అంతర్జాతీయ యోగా దినోత్సవం వేళ సూర్యాపేట పోలీస్ సిబ్బందితో కలిసి ఎస్పీ యోగాసనాలు

**సూర్యాపేట జూన్ 21 (వుదయం ప్రతినిధి):** పోలీస్ సిబ్బంది శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటేనే విధి నిర్వహణ సమర్థవంతంగా చేయగలరని జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ గారు అన్నారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన సామూహిక యోగా కార్యక్రమంలో ఎస్పీ గారు స్వయంగా పాల్గొని సిబ్బందితో కలిసి యోగాసనాలు వేశారు. ఒత్తిడిని జయించేది యోగా: ఈ సందర్భంగా ఎస్పీ నర్సింహా గారు మాట్లాడుతూ, "పోలీస్ ఉద్యోగం అంటేనే 24 గంటల ఒత్తిడి. శాంతిభద్రతలు, నేరాల నియంత్రణ, బందోబస్తు విధుల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండాలి. ఈ ఒత్తిడిని అధిగమించడానికి, మానసిక ప్రశాంతత పొందడానికి యోగా చక్కటి మార్గం" అని అన్నారు.

"ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు యోగా, ప్రాణాయామం చేస్తే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. బీపీ, షుగర్, గుండె జబ్బులు దూరమవుతాయి. ఏకాగ్రత, ఓర్పు, సహనం అలవడతాయి. ఇవన్నీ పోలీస్ విధులకు చాలా అవసరం" అని సిబ్బందికి సూచించారు.ప్రజలకు ఆదర్శంగా: "యోగా మన భారతదేశం ప్రపంచానికి ఇచ్చిన గొప్ప వరం. దీన్ని ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకోవాలి. పోలీస్ శాఖలోని ప్రతి ఒక్కరూ యోగాను అలవాటు చేసుకుని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రజలకు ఆదర్శంగా నిలవాలి" అని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డిఎస్పీలు ప్రసన్నకుమార్, నరసింహాచారి, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది వందలాది మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. యోగా శిక్షకులు పలు రకాల ఆసనాలు, ప్రాణాయామ పద్ధతులను సిబ్బందికి నేర్పించారు. వృక్షాసనం, తాడాసనం, భుజంగాసనం వంటి ఆసనాలను అందరూ సామూహికంగా వేశారు.

# గొప్పవిజయాలకు సూత్రాలు పాటించాలి

మాజీ జేడీ లక్ష్మీనారాయణ




**కోదాడ, జూన్ 21(వుదయం):** విద్యార్థులు గొప్ప విజయాలు సాధించాలంటే లక్ష్యాలు నిర్దేశించుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలని సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వీవీ లక్ష్మీనారాయణ అన్నారు. కోదాడ పబ్లిక్ క్లబ్‌లో కత్రం చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కత్రం యంగ్ ఇండియా మెరిట్ స్కాలర్‌షిప్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన 39 మంది విద్యార్థులకు రూ.4.20 లక్షల స్కాలర్‌షిప్‌లు అందజేశారు. విద్యార్థులు ఐఐటీ, నిట్, నీట్‌లో సీట్లు సాధించేందుకు ఫౌండేషన్ సహకరిస్తుందని వ్యవస్థాపకులు కత్రం శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. కోదాడ నియోజకవర్గం నుంచి 1000 మంది ఇంజనీర్లు, 1000 మంది డాక్టర్లను తయారు చేయడమే లక్ష్యమన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలు మూసివేతను మానుకోవాలి



**యాదాద్రి భువనగిరి, జూన్ 21(వుదయం):** ఈ రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు లేరనే సాకుతో ప్రభుత్వ పాఠశాలలు మూసివేతకు రంగం సిద్ధం చేస్తున్న ప్రభుత్వ విధానాలను ఉపసంహరించుకోవాలని,ఒకప్పుడు వందలాది మంది విద్యార్థులతో ఒక వెలుగు వెలిగిన ప్రభుత్వ పాఠశాలలు నేడు వెలవెలబోతున్నాయని, విద్యార్థులు బడిబాట పట్టాలంటే సమస్యల పరిష్కారమే మార్గమని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్య నిర్వీర్యం అయితే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యపై తల్లిదండ్రులలో నమ్మకం కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఆర్భాటంగా ఫ్లెక్సీ పెట్టి, ఫోటో దిగి, బడిబాడ ప్రచారాన్ని నిర్వహిస్తే విద్యార్థుల ప్రభుత్వ పాఠశాలలకు రారని శాంతి కుమార్ పేర్కొన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలను నియంత్రించకపోవడంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఏదైతే విద్యార్థి వ్యతిరేక విధానాల అవలంబించిందో ఈ ప్రభుత్వం కూడా విద్యార్థి వ్యతిరేక విధానాల్ని అనుసరిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల విద్యా రంగానికి ఒరిగిందేమీ లేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలు రాష్ట్రవ్యాప్తంగా సుమారుగా 26 వేల పైచిలుక పాఠశాలలను కుదించి నాలుగు వేల పాఠశాలకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావాలని ఆలోచనను విరమించుకోవాలన్నారు.. యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలను నియంత్రించడంలో ప్రభుత్వాలు గానీ ప్రభుత్వ అధికారులు గానీ ద్వంద వైఖరిని ప్రదర్శిస్తున్నాయని ఆయన అన్నారు.విద్యను సంతలో సరుకుగా మార్చేశాయనీ ,ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఆయా విద్యా సంస్థలు మార్కెట్ కేంద్రాలుగా తలపిస్తు,మార్కెట్ చేస్తూ విద్యను పూర్తిగా వ్యాపార పరం చేస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి ఆయా ఆయా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. అడ్మిషన్స్ తీసుకుంటే డొనేషన్లు బుక్కు సపరేట్ యూనిఫామ్ సపరేట్ ఫీజులు వసూళ్ల దందాకు తెరలేపాయని , విద్య హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు 25% ఫీజు రాయితీ ఇవ్వాలని నిబంధనలు ఉన్న ఆ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారన్నారు. జర్నలిస్ట్ పిల్లలకు 50% ఫీజు రాయితీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఈ జిల్లాలో శ్రీ చైతన్య రాక్ వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్ పేర్లతో నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ, లుకు లక్ష పది ,లక్ష ఇరవై వేలు అంటూ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఫీజుల మోత మోగిస్తున్నాయన్నారు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదివించాలని తల్లిదండ్రుల ఆశను ఆశరాగా మలుచుకున్న. కార్పొరేట్ ప్రవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఫీజులు దోపిడీకి పురిగొల్పుతున్నారని ఆయన పేర్కొన్నారు.